క్లుప్తంగా

బీఆర్ఎస్‌లో చేరికలు


నాయకులను పార్టీలోకి ఆహ్వానిస్తున్న పల్లా రాజేశ్వర్‌రెడ్డి

మద్దూరు(హుస్నాబాద్): మండలంలోని సలాఖపూర్‌కు చెందిన మండల యూత్ కాంగ్రెస్ నాయకుడు బియ్య రమేష్‌తో పాటు 20 మంది కాంగ్రెస్ నాయకులు వైస్ ఎంపీపీ మల్లిపెద్ది సుమలత మల్లేశం, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మేక సంతోష్‌కుమార్ ఆధ్వర్యంలో జనగామ బీఆర్ఎస్ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో మర్మాముల సర్పంచ్ సుందరగిరి స్రవంతి, మాజీ ఎంపీటీసీ సూర్ణ ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

స్మృతి ఇరానీకి చేనేత చీర బహూకరణ


కేంద్ర మంత్రికి చీరను బహూకరిస్తున్న తిరుమల

హుస్నాబాద్: దుబ్బాకలో శుక్రవారం నిర్వహించిన మహిళా గర్జనకు ముఖ్య అతిథిగా హాజరైన కేంద్ర మంత్రి స్మృతి ఇరానీకి బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ లక్కిరెడ్డి తిరుమల చేనేత చీరను బహూకరించారు. బతుకమ్మ పండుగ కానుకగా చేనేత చీరను అందించి పండుగ శుభాకాంక్షలు తెలిపినట్లు తిరుమల తెలిపారు. కార్యక్రమంలో మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి తోట స్వరూప, శారద, మహిళలు పాల్గొన్నారు.

చెత్త తొలగింపు

హుస్నాబాద్: పట్టణంలోని ఎన్నికల డిస్ట్రిబ్యూటర్ కేంద్రం, స్ట్రాంగ్ రూంను ఏర్పాటు చేసిన ప్రభుత్వ మోడల్ స్కూల్ వద్ద పారిశుద్ధ్య పనులను మున్సిపల్ కమిషనర్ రాజశేఖర్ శుక్రవారం పర్యవేక్షించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు స్కూల్ ఆవరణలో ఉన్న పిచ్చి మొక్కలు, చెత్తను జేసీబీ సహాయంతో పూర్తిగా తొలగించి చదును చేయించారు. అలాగే ఆరపల్లె చెరువు కట్ట వద్ద ఉన్న చెత్తను శుభ్రం చేయించి బతుకమ్మకు ఏర్పాట్లు చేశారు.

పుస్తెలతాడు చోరీ

మద్దూరు(హుస్నాబాద్): వృద్ధురాలి మెడలో నుంచి పుస్తెలతాడు ఎత్తుకుపోయిన ఘటన మండలంలోని నర్సాయపల్లి గ్రామంలో శుక్రవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన కడవేర్గు కమల అనే వృద్ధురాలి ఇంటి పక్కనే దుర్గమ్మ గుడి నిర్మిస్తున్నారు. నిర్మాణంలో కూలీ పని చేస్తున్న కాశీ నాగప్రవీణ్ వృద్ధురాలితో చనువు పెంచుకొని మాయమాటలతో నమ్మించి ఆమె మెడలోని పుస్తెలతాడుని లాక్కొని పోయాడు. పోలీసులకు ఫిర్యాదు చేయగా, నిందితుడిని పోలీసులు రిమాండ్‌కు తరలించారు.

నగదు పట్టివేత


దౌల్తాబాద్: నగదును చూపుతున్న అధికారులు

అక్కన్నపేట(హుస్నాబాద్)/దౌల్తాబాద్ (దుబ్బాక): అక్కన్నపేట మండల కేంద్రంలోని చెక్‌పోస్టు వద్ద శుక్రవారం పోలీసుల తనిఖీల్లో రూ. 2.3 లక్షల నగదును పట్టుకున్నట్లు ఎస్సై తాండ్ర వివేక్ పేర్కొన్నారు. టాటాఏసీ వాహనం హుస్నాబాద్ మీదుగా జనగామ జిల్లాకు వెళ్తుండగా తనిఖీ చేయగా ఎలాంటి ఆధారాలు లేకుండా తరలిస్తున్న నగదును స్వాధీనం చేసుకున్నట్టు తెలిపారు. దౌల్తాబాద్ మండల పరిధిలోని ముబారస్‌పూర్ శివారులో ఎంపీఓ సయ్యద్, పోలీస్‌లు తనిఖీలు నిర్వహించారు. ఎలాంటి పత్రాలు లేకుండా తీసుకువస్తున్న రూ. 2 లక్షల 72 వేలు సీజ్ చేశారు.

'విశ్వకర్మ యోజనను సద్వినియోగం చేసుకోండి'


దరఖాస్తులు స్వీకరిస్తున్న బీజేపీ నాయకులు

చేర్యాల(సిద్దిపేట): ప్రధాని మోదీ ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన పీఎం విశ్వకర్మ యోజనను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా ఎదగాలని బీజేపీ రాష్ట్ర నాయకుడు చక్రధర్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని ఆకునూరులో నిర్వహించిన పీఎం విశ్వకర్మ యోజన నమోదు కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో మహిళా మోర్చ నాయకురాలు తోకల ఉమారాణి, బీజేవైఎం జిల్లా కార్యదర్శి మనోజ్‌కుమార్ పాల్గొన్నారు.

ఘనంగా బతుకమ్మ సంబరాలు

జిల్లాలో బతుకమ్మ సంబురాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఏడో రోజు జిల్లాలోని నంగునూరు, చిన్నకోడూరు, కొండపాక, కొమురవెల్లి మండలాల పరిధిలోని పలు గ్రామాల్లో సద్దుల బతుకమ్మ నిర్వహించారు. అనంతరం సమీపంలోని చెరువుల్లో బతుకమ్మలను నిమజ్జనం చేశారు.


నంగునూరు: బతుకమ్మ ఆడుతున్న మహిళలు


కొమురవెల్లి: తపాస్‌పల్లిలో..


కొండపాక: బతుకమ్మ ఆడుతున్న మహిళలు


కొండపాక: నెత్తిన బోనాలతో మహిళలు


ప్రశాంత్‌నగర్(సిద్దిపేట): మందపల్లిలో..


చిన్నకోడూరు: మాచాపూర్‌లో..

పారదర్శకంగా ధాన్యం కొనుగోళ్లు

బెజ్జంకి(సిద్దిపేట): ధాన్యం కొనుగోళ్లలో రైతులకు ఇబ్బంది లేకుండా పారదర్శకంగా నిర్వహించాలని మార్కెటింగ్ డీపీఎం కరుణాకర్ సూచించారు. బెజ్జంకిలోని ఐకేపీ కార్యాలయంలో శుక్రవారం ధాన్యం కొనుగోళ్లపై ట్యాబ్ ఆపరేటర్లకు శిక్షణ ఇచ్చారు. ఎలాంటి ఆటంకాలు లేకుండా కొనుగోళ్లు చేపట్టాలని సూచించారు. కార్యక్రమంలో డీపీఎం విద్యాసాగర్, తహసీల్దార్ శ్యాం, ఏఓ సంతోష్, ఏపీఎం నర్సయ్య, సీసీలు సారయ్య, తిరుపతి, పద్మ, మండల సమైఖ్య అధ్యక్షురాలు మంజుల, తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తి అదృశ్యం


కృష్ణమూర్తి

దుబ్బాకరూరల్: వ్యక్తి అదృశ్యమైన సంఘటన అక్బర్‌పేట- భూంపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలోని చిన్ననిజాంపేటలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం గ్రామానికి చెందిన కృష్ణమూర్తి (30) గురువారం రాత్రి భోజనం చేసి ఇంట్లో నిద్రించాడు. రాత్రి రెండు గంటలకు అతడి భార్య లేచి చూడగా కనిపించలేదు. ఫోన్ చేయగా స్విచ్ఛాఫ్ వచ్చింది. శుక్రవారం ఉదయం బంధువులు, స్నేహితుల వద్ద ఆరా తీసిన ఆచూకీ లభించలేదు. భార్య స్రవంతి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్ఐ భువనేశ్వర్ తెలిపారు. కృష్ణమూర్తి స్వగ్రామం సిద్దిపేట మండలం పుల్లూరు గ్రామం. ఆరు నెలలుగా కుటుంబంతో కలిసి చిన్ననిజాంపేటలో ఉంటున్నాడు.

ఓటు హక్కును వినియోగించుకోవాలి

ఆర్డీఓ బెన్ షాలోమ్

హుస్నాబాద్: ఎన్నికల సమయంలో ప్రజలు ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా స్వచ్ఛందంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఎన్నికల అధికారి, ఆర్డీఓ బెన్ షాలోమ్ పిలుపునిచ్చారు. శుక్రవారం ఐఓసీ కార్యాలయంలో ఎంసీసీ, ఎఫ్ఎస్‌టీ, వీఎస్‌టీ, వీవీటీ టీమ్‌లకు ఎన్నికల నియామవళిపై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఆర్డీఓ మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ విధిగా విధులకు హాజరుకావాలని సూచించారు. ఎన్నికల్లో ఓటర్లకు ప్రలోభపెట్టి ఏ వస్తువైనా, డబ్బు, మద్యం పంపిణీ మీ దృష్టికి వచ్చిన వీడియో తీయించాలన్నారు. వీడియో చట్ట పరిధిలోని సెక్షన్ ప్రకారం నిబంధనలకు లోబడి వస్తువులు, డబ్బులు లభించిన ఎడల పంచనామ నిర్వహించి సంబంధిత అధికారులకు నివేదికను సమర్పించాలన్నారు. హుస్నాబాద్ నియోజకవర్గంలోని కొన్ని పోలింగ్ కేంద్రాల్లో సుమారు 2 కి.మీ దూరం ఉన్న దృష్ట్యా వారికి ప్రభుత్వమే వాహన సౌకర్యం కల్పిస్తుందన్నారు. ఇందుకు భిన్నంగా ప్రజలు ఏ పార్టీ వాహనంలో వెళ్లి ఓటు హక్కు వినియోగించకూడదని ఆర్డీఓ పేర్కొన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ రవీందర్‌రెడ్డి, డీఏఓ అహ్మద్‌ఖాన్, డిప్యూటీ తహసీల్దార్ అశోక్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



ఎన్నికల నియమావళి పత్రాలను విడుదల చేస్తున్న ఆర్డీఓ బెన్ షాలోమ్ తదితరులు

మహాసభలను విజయవంతం చేయండి


పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న సంఘం నాయకులు

హుస్నాబాద్: హైదరాబాద్‌లో ఈనెల 29, 30వ తేదీల్లో నిర్వహించే ఏఐవైఎఫ్ 2వ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు జనగామ రాజ్‌కుమార్ కోరారు. పట్టణంలోని అనభేరి, సింగిరెడ్డి అమరుల భవన్‌లో శుక్రవారం మహాసభల పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం లీకేజీలకు పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకోవడంలో పూర్తిగా విఫలమైందన్నారు. కార్యక్రమంలో సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాస్, మంజుల, సంజీవరెడ్డి ఉన్నారు.

చెరువులో దూకి వ్యక్తి ఆత్మహత్య


ఎల్లయ్య (ఫైల్)

వర్గల్(గజ్వేల్): ఇంటి నిర్మాణం కోసం చేసిన అప్పులు తీర్చలేక మద్యానికి బానిసై జీవితంపై విరక్తితో చెరువులో దూకి వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ఘటన వర్గల్ మండలం వేలూరులో జరిగింది. గౌరారం ఎస్సై విజయభాస్కర్ తెలిపిన ప్రకారం.. వేలూరుకు చెందిన కర్రె ఎల్లయ్య(48)కూలీ పని చేస్తుంటాడు. అతనికి భార్య భాగ్యమ్మ, ముగ్గురు కుమారులు, కూతురు ఉన్నారు. అప్పు చేసి కొత్త ఇల్లు కట్టుకున్నారు. అప్పు తిరిగి ఎలా తీర్చాలో అని కుటుంబ సభ్యులకు చెబుతూ బాధపడేవాడు. ఈక్రమంగా మద్యానికి బానిసయ్యాడు. గురువారం రాత్రి అతను ఇంటి నుంచి వెళ్లి తిరిగి రాలేదు. గ్రామ సమీప రంగం చెరువు వైపు వెళ్లినట్లు గ్రామస్తులు ఒకరు చెప్పగా చెరువులో గాలింపు చేపట్టారు. శుక్రవారం మృతదేహం లభ్యమైంది. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

బీజేపీలోకి భారీగా చేరికలు


పార్టీలో చేరిన వారితో ఎమ్మెల్యే రఘునందన్‌రావు

దుబ్బాకటౌన్/రాయపోలు: నియోజకవర్గంలోని పలు మండలాలకు చెందిన పలువురు బీజేపీలో చేరారు. శుక్రవారం దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్ రావు వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. రాయపోలు మాజీ సర్పంచ్ సింగరబోయిన స్వామితో పాటు వార్డు సభ్యులు, బీఆర్ఎస్ కార్యకర్తలు బీజేపీ తీర్థం పుచ్చుకున్నారు. అలాగే కొత్తపల్లికి చెందిన ఎమ్మార్పీఎస్ నాయకులతో పాటు పలువురు బీఆర్ఎస్ కార్యకర్తలు బీజేపీలో చేరారు. లింగారెడ్డిపల్లికి చెందిన సుమారు 30 మంది బీఆర్ఎస్ కార్యకర్తలు బీజేపీలో చేరారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నేను కొట్లాడితేనే దుబ్బాకలో బస్టాండ్, 100 పడకల ఆసుపత్రి, అయిందని తెలిపారు.

వైభవంగా శరన్నవరాత్రి ఉత్సవాలు

ప్రశాంత్‌నగర్ (సిద్దిపేట): దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు జిల్లా వ్యాప్తంగా వైభవంగా కొనసాగుతున్నాయి. ఆరోరోజు శుక్రవారం అమ్మవారు భక్తులకు సరస్వతీ మాతగా దర్శనమిచ్చారు. భక్తులు కుంకుమార్చన, పుష్పార్చన, విద్యాభ్యాసాలు, అన్నదాన తదితర కార్యక్రమాలు నిర్వహించారు.


సిద్దిపేట: సరస్వతీమాతగా వాసవి కన్యాక పరమేశ్వరి అమ్మవారు


కొండపాక: మర్పడ్గ విజయదుర్గా క్షేత్రంలో అమ్మవారు


సిద్దిపేట: వేంకటేశ్వర ఆలయంలో..


చేర్యాల: ఆకునూరులో కుంకుమపూజలు


సిద్దిపేట పట్టణంలో..


దుబ్బాక: భక్తుల ప్రత్యేక పూజలు

సంక్షిప్త వార్తలు

◆ **కారు బోల్తా: దంపతులకు గాయాలు**

అక్కన్నపేట(హుస్నాబాద్): విద్యుత్ సబ్‌స్టేషన్ మలుపు వద్ద ఓ కారు గురువారం రాత్రి బోల్తా కొట్టింది. ఈసంఘటన మండల కేంద్రంలోని విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద చోటు చేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం.. చెన్నై నుంచి మంచిర్యాలకు కారులో ప్రయాణిస్తున్న కుటుంబసభ్యులు అదుపు తప్పి ప్రమాదానికి గురయ్యారు. ఈ ఘనటలో దంపతులు స్వల్ప గాయాల పాలయ్యారు.

◆ **కేసు నమోదు**

కొండపాక(గజ్వేల్): అక్రమంగా మద్యం అమ్ముతూ పట్టుబడిన తాటిపాముల ఎల్లాగౌడ్‌పై కేసు నమోదు చేసినట్లు త్రీటౌన్ సీఐ భానుప్రకాశ్ తెలిపారు. మండలపరిధిలోని సిర్సనగండ్లలో కొందరు అక్రమంగా మద్యం అమ్ముతున్నారన్న సమాచారం మేరకు శుక్రవారం పోలీసులు తనిఖీలు నిర్వహించారు. ఈక్రమంలో ఎల్లాగౌడ్ ఇంట్లో అక్రమంగా 14 లీటర్ల మద్యం పట్టుకున్నామన్నారు. ఈమేరకు మేరకు కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

◆ **సీడీ ఆవిష్కరణ**



మర్కూక్(గజ్వేల్): మండంలోని ఎర్రవల్లికి చెందిన పరశురాం 'సలాం కేసీఆర్' అనే పాటను రాయగా దానికి బట్టు అంజిరెడ్డి దర్శకత్వం వహించారు. ఈ పాట సీడీని శామీర్‌పేట మండలంలోని అంతాయపల్లి ఎస్ఎస్ఆర్ కన్వెన్షన్ సెంటర్‌లో సీఎం కేసీఆర్ ఆవిష్కరించారు. ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి, ఎంపీపీ పాండుగౌడ్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ బాల్‌రాజు, తదితరులు పాల్గొన్నారు.

◆ **బీసీ, ఎస్సీ, ఎస్టీల రాజ్యస్థాపనే లక్ష్యం**



సిద్దిపేటకమాన్: రాష్ట్రంలో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీల రాజ్యస్థాపనే లక్ష్యంగా రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల్లో తమ పార్టీ అభ్యర్థులను ఎన్నికల బరిలో నిలుపుతుందని ధర్మ సమాజ్ పార్టీ సిద్దిపేట నియోజకవర్గ అభ్యర్థి కర్రోల్ల బాబు అన్నారు. సిద్దిపేట ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం ఆయన మాట్లాడారు. సమావేశంలో నాయకులు రాజు, ప్రసన్న, సురేష్, జ్యోతి, సుమన్, సిద్ధు, బాబురావు తదితరులు పాల్గొన్నారు.

◆ **న్యాయం చేయాలని వినతి**

కోహెడ(హుస్నాబాద్): రెవెన్యూ సిబ్బంది నిర్లక్ష్యంతో పట్టా మార్పిడి జరిగిన శ్రీరాములపల్లికి చెందిన రైతు ఎల్లయ్యకు న్యాయం చేయాలని బీజేపీ మండల పార్టీ ఆధ్వర్యంలో తహసీల్దార్ సురేఖకు శుక్రవారం వినతిపత్రం అందించారు. అలాగే తప్పుడు పట్టా చేసిన రెవెన్యూ సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో రమేశ్, సంతోష్, కిష్టారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

◆ **కాంగ్రెస్‌తోనే సబ్బండ వర్గాలకు న్యాయం**

దుబ్బాకరూరల్: మండలంలోని రామక్కపేటకు చెందిన 50 మంది మహిళలు బీఆర్ఎస్, బీజేపీ పార్టీ నుంచి కాంగ్రెస్‌లో చేరారు. పార్టీలో చేరిన వారికి కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి చెరుకు శ్రీనివాస్‌రెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ అధికారంలోకి వస్తేనే సబ్బండ వర్గాలకు న్యాయం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో శ్రీనివాస్, ఆకుల శ్రీనివాస్, భరత్, రవి పాల్గొన్నారు.



◆ **దీఈఓ ప్రత్యేక పూజలు**

హుస్నాబాద్: పట్టణంలోని టీచర్స్ కాలనీలో ఏర్పాటు చేసిన దుర్గాదేవి మండపంలో శుక్రవారం అమ్మవారు సరస్వతీ దేవిగా దర్శనమిచ్చారు. ఈసందర్భంగా జిల్లా విద్యాధికారి శ్రీనివాస్‌రెడ్డి, ఎంఈఓ దేశిరెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు.